



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం,
జనవరి 27, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## ప్రతి ఇంటికి నెలకు ఫ్రీగా రూ.25వేలు: కేజ్రీవాల్

## నేడు ఇండోర్‌కు సీఎం, డిప్యూటీ సీఎం

అంబేడ్కర్ స్వగ్రామంలో సంవిధాన్ బచావో ర్యాలీకి హాజరు



## ఉత్తరాఖండ్‌లో నేటి నుంచే ఉమ్మడి పౌరస్మృతి

సీఎం ధామీ ప్రకటన ..

తొలి రాష్ట్రంగా రికార్డు





# మార్చిలోగా అర్హులందరికీ పథకాలు అమలు: సీఎం రేవంత్

### 4పథకాలు అమలు చేస్తాం: ముఖ్యమంత్రి రేవంత్

- రాష్ట్రంలోని 70 లక్షల మంది రైతులకు రైతు భరోసా
- 26వ తేదీ రాత్రి నుంచే రైతుల ఖాతాల్లో డబ్బులు పడతాయి
- రైతుకు కాంగ్రెస్‌కు మధ్య బలమైన అనుబంధముంది
- ఇందిరమ్మ ఇళ్లు అంటేనే వైఎస్సార్ గుర్తొస్తారన్న ముఖ్యమంత్రి
- ఒక్క కొడంగల్‌లోనే 20 వేల వరకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని హామీ
- నారాయణపేట జిల్లా చంద్రవంచ సభలో ప్రసంగం

మహబూబ్‌నగర్: 'రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన వారందరికీ మార్చి 31లోగా నాలుగు పథకాలను అందజేస్తాం. అప్పటివరకు కార్యక్రమాలు కొనసాగుతాయి. రాష్ట్రంలోని 70 లక్షల మంది రైతులకు రైతు భరోసా కింద ఎకరాకు రూ.6 వేల చొప్పున జనవరి 26 అర్ధరాత్రి నుంచే టకీటకీమని రైతుల ఖాతాల్లో పడతాయి..' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. 'భూమికి విత్తనానికి మధ్య ఎలాంటి బంధముందో, రైతుకు కాంగ్రెస్‌కు మధ్య అలాంటి బలమైన అనుబంధముంది. 2004లో వైఎస్ రాజశేఖరరెడ్డి ఎల్బీ స్టేడియం వేదికగా రైతులకు 9 గంటల ఉచిత విద్యుత్ ప్రకటించారు. రూ.1,200 కోట్ల విద్యుత్ బకాయిలను

(మిగతా 2వ పేజీలో)

# గర్వించేలా గణతంత్రం

- కన్నులపండువగా రిపబ్లిక్ డే వేడుకలు
- సైనిక పాటవం చాటిన అత్యాధునిక క్షిపణులు, యుద్ధ విమానాలు
- ఆకట్టుకున్న శకటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు
- సంప్రదాయ గుర్రపు బగ్గీలో విచ్చేసిన రాష్ట్రపతి, సుబియాంటో



న్యూఢిల్లీ: భారత సైనిక శక్తిని, ఆయుధ పాటవాన్ని, సాంస్కృతి వైభవాన్ని ప్రదర్శిస్తూ 76వ గణతంత్ర వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. అత్యాధునిక క్షిపణులు, యుద్ధ విమానాల ప్రదర్శన, జవాన్ల కవాతు దేశమంతా గర్వంతో ఉప్పొంగేలా సాగాయి. 'సశక్త్ ఔర్ సురక్షిత్' పేరిట తొలిసారి ప్రదర్శించిన త్రివిధ దళాల ఉమ్మడి శకటం ఆకట్టుకుంది. ఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో ఆదివారం జరిగిన ఉత్సవాల్లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు, త్రివిధ దళాధిపతులు, ప్రముఖుల పాల్గొన్నారు. ఇండొనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో కలిసి రాష్ట్రపతి సంప్రదాయ బగ్గీలో కర్తవ్యపథ్‌కు చేరుకున్నారు. త్రివిధ దళాల సైనికులు ఆమెకు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం రాష్ట్రపతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పరేడ్ ప్రారంభమైంది. మొదట లెఫ్టినెంట్ అహన్‌కుమార్ నేతృత్వంలో

(మిగతా 2వ పేజీలో)

# తడిబట్టలతో రా.. నేనూ వస్తా

## సీఎం రేవంత్‌రెడ్డికి హరీశ్ సవాల్




గజ్వేల్, జనవరి 26: పాలమూరును ఎవరు నిర్లక్ష్యం చేశారో ప్రమాణం చేసేందుకు పవర్‌ఫుల్ కురుమూర్తి దేవాలయానికి నువ్వు తడి బట్టలతో రా.. నేను కూడా వస్తానంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సవాల్ విసిరారు. మహబూబ్‌నగర్ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టుల గురించి బీఆర్ఎస్ పట్టించుకోలేదంటూ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆయన ఘాటుగా స్పందించారు. ఆదివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ మున్సిపల్ పాలకవర్గ అభినందన సభలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్, టీడీపీ హయంలో పాలమూరును మోసం చేసింది నిజం కాదా? అని ప్రశ్నించారు. కల్వకుర్తి, నెట్టంపాడు, బీమా, కోయిల్‌సాగర్ పెండింగ్ ప్రాజెక్టులను నీటిపారుదల శాఖ మంత్రిగా తాను రాత్రింబవళ్లు అక్కడే పడుకొని రూ.నాలుగు వేల కోట్లు ఖర్చు చేసి 6.5 లక్షలసభలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్, టీడీపీ హయంలో పాలమూరును మోసం చేసింది నిజం కాదా? అని ప్రశ్నించారు. కల్వకుర్తి, నెట్టంపాడు, బీమా, కోయిల్‌సాగర్ పెండింగ్ ప్రాజెక్టులను


(మిగతా 2వ పేజీలో)

## నాలుగు పథకాలకు ఏటా రూ.45 వేల కోట్లు


బీఆర్ఎస్ గత పదేళ్లలో చేసి ఉంటే.. మాకు పని ఉండేదే కాదు

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క





## పెళ్లికి నిరాకరించడం ఆత్మహత్యకు పురిగొల్పినట్లు కాదు: సుప్రీం



# జనసేన పార్టీ శ్రేణులకు పవన్ కల్యాణ్ కీలక సందేశం

- జనసైనికులకు, వీరమహిళలకు పవన్ బహిరంగ లేఖ
- అనవసర వివాదాల జోలికి వెళ్లవద్దని సూచన
- తాను ఏ రోజూ పదవుల కోసం రాజకీయాలు చేయలేదని స్పష్టీకరణ

జనసేన పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తన పార్టీ శ్రేణులకు కీలక సందేశం అందించారు. ప్రియమైన జనసైనికులకు, వీరమహిళలకు, జనసేన నాయకులకు నా హృదయపూర్వక నమస్కారం... అంటూ బహిరంగ లేఖ రాశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో జనసేన-టీడీపీ-బీజేపీలతో కూడిన ఎన్డీయే కూటమి సాధించిన అద్వితీయ ఘనవిజయం చారిత్రాత్మకం అని పేర్కొన్నారు. గత ఐదేళ్లుగా వైసీపీ సాగించిన నిరంకుశ పాలనపై, పాలకుల అవినీతిపై, సంఘ విద్రోహ చర్యలపై, చట్టసభల్లో వారు చేసిన జుగుప్సాకర వ్యవహార శైలిపై, శాంతిభద్రత వైఫల్యాలపై ప్రజలు విసుగుచెందారని పవన్ పేర్కొన్నారు. "అభివృద్ధికి తావులేకుండా చేసి, రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్ గా మార్చడంతో... ప్రజలు అనుభవం కలిగిన, భావితరాల భవిష్యత్ గురించి ఆలోచించే నేతల కూడిన కూటమిపై నమ్మకం ఉంచారు. దాని ఫలితమే 94 శాతం విజయంతో 175కి 164 స్థానాలను ఎన్డీయే కూటమికి లభించాయి. అదే సమయంలో... జనసేన పార్టీ 100 శాతం స్ట్రయిక్ రేట్ తో... పోటీ చేసిన 21 అసెంబ్లీ స్థానాలు, 2 ఎంపీ స్థానాల్లో ఓటమి అనేది లేకుండా అన్నింటినీ గెలుచుకుంది. ప్రజలు అందించిన ఈ విజయాన్ని బాధ్యతగా

(మిగతా 2వ పేజీలో)

# శ్రీలంకలో శాంకరి దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బద్దం ధనుంజయ్ గౌడ్





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : శ్రీలంక తూర్పు తీరంలో ట్రింకమాలిలో అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటి అమ్మవారి ఆలయంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్ధం ధనుంజయ్ గౌడ్, వసుంధర ఫర్నిచర్ అధినేత చెక్క బాల్ నరసింహ, ఆల యంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం ఆల యంలో ఉన్న జింకలతో కాలక్షేపం చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇక్కడ సతీదేవి కాలి పట్టీలు పడ్డాయని హిందూపురాణాల ప్రకారం తెలుస్తుంది అన్నారు, కోనేశ్వరం శివాలయం పక్కనే కొత్త ఆలయాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఆలయం ఒక కొండపై ఉంది. శాంకరీ దేవి ఆలయం ఒక అందమైన రాతి కొండపై చదునైన ప్రదేశం మీద ఉంది. దీనికి రావణన్ వీడు అని పేరు పెట్టారు అని అన్నారు, బద్దం ధనుంజయ్ గౌడ్, చెక్క బాల్ నరసింహ

# ప్రజా పాలన సంక్షేమ పథకాల పత్రాలను లబ్దిదారులకు పంపిణి చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ జనవరి 26 వార్త మిర్రర్: దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన సంక్షేమ పథకాలు రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డుల పథకాలను ప్రారంభించి, మంజూరు పత్రాలను లబ్దిదారులకు పంపిణి చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.ఈ సందర్బంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ రైతు భరోసా పథకం ద్వారా ప్రస్తుతం ఉన్న 10 వేల రూపాయలను 12 వేలకు పెంచడం జరిగింది.దేశంలోనే మొదటి సారిగా భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలకు 12 వేలు రూపాయలు ఇవ్వబోతున్నాం అని రైతులకు 2 లక్షల లోపు రైతు రుణమాఫీ చేశాం అని ఆయన అన్నారు. ప్రజలు ఎవరు అధైర్యపడవద్దు అని అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు వర్తిస్తాయి అని కింది స్థాయిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రేషన్ కార్డుల ,ఇందిరమ్మ ఇళ్ల పై జరుగుతున్న తప్పుడు సమాచారం పై ప్రజల్లో అవగాహన కల్పించాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్డీవో రమణ రెడ్డి,ప్రత్యేక అధికారి శ్రీ లక్ష్మీ, ఎంపీడీఓ డేనియల్,తహసీల్దార్ సంతోష్,పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మాజీ మార్కెట్ చైర్మన్



వెంకటయ్య గౌడ్,మాజీ జడ్పీటీసీ అరుణ సురేష్ గౌడ్,సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్,మాజీ ఎంపీటీసీ కొర్ర గౌతమి-రాంసింగ్ నాయక్,మాజీ సర్పంచ్ పాండు నాయక్,సీత్య నాయక,శ్రీను నాయక్,మాజీ ఉప సర్పంచ్ వెంకట్,చిన్న నాయక్,ఎంపీఓ నీలిమ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## కల్వకుర్తి నియోజకవర్గంలో కలియుగ దాన కర్ణుడు ఉప్పల వెంకటేష్

### ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు

అమంగల్ ప్రతినిధి శివ వార్త మిర్రర్ : ముత్యాలమ్మ దేవాలయం నిర్మాణం కోసం తలకొండపల్లి మండలం కోరంతకుంట తండా గ్రామపంచాయతీకి చెందిన పోతురాజుకుంట తాండ ముత్యాలమ్మ దేవాలయ నిర్మాణం కోసం 50వేల రూపాయలు. ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ చైర్మన్ మరియు తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మాజీ సర్పంచ్ మరియు తలకొండపల్లి సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్ ద్వారా తండావాసులకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రవి నాయక్ రవీందర్ రమేష్ రవి తావుర్య నాయక్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు: అదేవిధంగా ఒక విద్యార్థి ఉన్నత విద్య కోసం - ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్ ఆర్థిక సహాయం అందించారు. కల్వకుర్తి పట్టణంలో నివాసముంటున్న కేరళ రాష్ట్రానికి చెందిన నిరుపేద యువతి జూన జాన్సన్ చదువు పైన ఆసక్తితో ఎయిర్ ఫోర్స్ చదువలని కోరికతో ఆర్థిక స్థోమత లేకపోవడంతో మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ని సంప్రదించగా వెంకటేష్ స్పందించి జూన జాన్సన్ విద్యార్థి విద్య కోసం 20,000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఇంటికి నెలకు ఫ్రీగా రూ.25వేలు: కేజ్రీవాల్

న్యూఢిల్లీ: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలను దేశం మొత్తంలో జరుగుతున్న రాజకీయ పోరుగా భావించాలని ఆమ్ఆద్మీపార్టీ (ఆప్) అధినేత అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ఈ ఎన్నికల్లో రెండు పరస్పర విరుద్ధ సిద్ధాంతాల మధ్య పోటీ నెలకొందన్నారు. పేదలకు ఉచిత పథకాలను వ్యతిరేకిస్తున్న బీజేపీ నేతృత్వంలోని కేంద్ర సర్కారు గత ఐదేళ్లలో వందలమంది కార్పరేట్ వ్యక్తుల రూ.10 లక్షల కోట్ల రుణాలను మాఫీ చేసిందని ఆరోపించారు. తాము ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఉచితాలుగా బీజేపీ పేర్కొనడాన్ని కేజ్రీవాల్ ఖండించారు. "ఉచిత విద్యుత్, మహిళలకు ఫ్రీ బస్ వంటి పథకాలను నిలిపేస్తామని బీజేపీ ఇప్పటికే చెప్పింది. ఒకవేళ ఆ పార్టీ ఎన్నికైతే మీరు ఈ ఖర్చులను భరించగలరా?' అని ప్రజలను కేజ్రీవాల్ ప్రశ్నించారు. తమ పార్టీ పథకాల వల్ల ఢిల్లీలో ప్రతి ఇంటికి రూ.25వేల విలువైన లబ్ధి అందుతోందని చెప్పారు. ఇదిలా ఉండగా.. 70 స్థానాలు ఉన్న ఢిల్లీ అసెంబ్లీకి ఫిబ్రవరి 5న పోలింగ్ జరగనుండగా 8వ తేదీన ఫలితాలు వెలువడనున్నాయి. ఈ ఎన్నికల్లో ప్రధాన పోరు ఆప్, బీజేపీ మధ్యే ఉండబోతోందని ఇప్పటికే స్పష్టమైంది.

## స్కిల్ అండ్ నాలెడ్జ్ శిక్షణ కేంద్రం ప్రారంభోత్సవంలో టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

ఆమనగల్ ప్రతినిధి శివ వార్త మిర్రర్ : ములుగు నియోజకవర్గం టాస్క్ రీజినల్ సెం టర్ (తెలంగాణ అకాడమి ఫర్. స్కిల్ అండ్ నాలెడ్జ్ శిక్షణ కేంద్రం) ప్రారంభోత్సవ కార్య క్రమంలో రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు డా. దనసరి అనసూయ(సీతక్క)తో కలిసి ప్రారంభోత్సవంలో టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మరియు టాస్క్ ఆఫీసర్స్ ప్రారంభించారు






## రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం అందించిన ట్రస్ట్ చైర్మన్ దశరథ్ నాయక్

ఆమనగల్ ప్రతినిధి శివ వార్త మిర్రర్ : కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన గురిగళ్ళ శేఖర్ గత కొన్ని రోజులుగా పక్షవాతంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ శేఖర్ ఇంటికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. తదుపరి కడ్తాల్ గ్రామానికి చెందిన వరికుప్పల కృష్ణయ్య కుమార్తె దీపిక గత కొన్ని రోజులుగా మానసిక స్థితి బాగాలేక అనేక ఇబ్బందులకు గురవుతున్న కృష్ణయ్యను పరామర్శించి, వారి కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించగా, కడ్తాల్ గ్రామ కమిటీ అధ్యక్షుడు, మాజీ ఉప సర్పంచ్ కడారి రామకృష్ణ 10,000 ఆర్థిక సాయం అందించారు. అలాగే గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్ మాజీ సర్పంచులు లక్ష్మీ నరసింహారెడ్డి హరిచంద్ నాయక్ రైతు సమితి అధ్యక్షులు నరసింహ మాజీ డైరెక్టర్ లాయక్ అలీ నాయకులు రామచంద్రయ్య వెంకటేష్ పాండు మహేష్ అంజి శ్రీకాంత్ రాజు కర్ణాకర్ సత్యం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ శ్రీనివాసపురం కాలనీలో జాతీయ జెండా ఎగర వేసిన కాలనీ అధ్యక్షులు మధు గౌడ్

### పారిశుధ్య సిబ్బందికి 10, వేల రూపాయల బట్టలిప్పించిన మధు గౌడ్

ఎల్బీనగర్, జనవరి 26: : 76వ గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని శ్రీ శ్రీనివాసపురం కాలనీ సంక్షేమ సంఘం భవనంలో కాలనీ అధ్యక్షుడు మధు గౌడ్ జాతీయ జెండాను ఆవిష్క ఎగరవేశారు. ఈ సందర్భంగా రోడ్లను శుభ్రం చేసే జిహెచ్ఎంసి సిబ్బందికి కాలనీ అధ్యక్షుడు మధు గౌడ్ తన సొంత నిధులు పదివేల రూపాయలతో వారికి కొత్త బట్టలను పంపిణీ చేశారు. ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

వార్త మిర్రర్ శంషాబాద్ : శంషాబాద్ మండల ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1976లో పదవ తరగతి చదివిన వారంతా ఆదివారం శంషాబాద్ మండల పరిధిలోని శ్రీ పద్మావతి ఫంక్షన్ హాల్ లో ఒకరినొకరు కలుసుకున్నారు. పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 50 ఏళ్ల క్రితం చదివిన మేము ఆత్మీయ సమ్మేళనం జరుపుకోవడం అభినందనియమన్నారు. అనంతరం కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్, తోట కృష్ణయ్య, అశోక్ గౌడ్, సురేందర్, ధనరాజ్, కృష్ణ అశోక్, రంగాచారి,నరసింహ, మురళి గుప్త, జ్ఞానేశ్వర్, నందు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ఐక్యత ఫౌండేషన్‌బి సహకారంతో (రూ.5 లక్షలతో) వెల్దండ రిక్రియేషన్ క్లబ్ అదనపు గది నిర్మాణం : ఐక్యత ఫౌండేషన్ చైర్మన్

ఆమనగల్ ప్రతినిధి శివ వార్త మిర్రర్ : వెల్దండ రిక్రియేషన్ క్లబ్ సభ్యుల కోరికమేరకు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ - సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ... రూ.5,00,000/-(ఐదు లక్షల రూపాయలతో) అదనపు గది నిర్మాణం పూర్తి చేసి... ఈరోజు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ సందర్బంగా వీ ఆర్ సి క్లబ్ మెంబెర్స్ టాస్క్ - సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఘనంగా సన్మానించి ,ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సంధర్బంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ అధ్యక్షులు శ్రీనివాస్ తో కార్యవర్గ సభ్యులకు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి , విఆర్. సి క్లబ్ మాజీ అధ్యక్షులు కృష్ణ రెడ్డి ,సురేష్ రెడ్డి ,సీనియర్ సభ్యులు విజేందర్ రెడ్డి ,బచ్చు రామకృష్ణ ,మాజీ కార్యదర్శి ఉప్పు ఆంజనేయులు ,నూతన అధ్యకులు శ్రీనివాస్ మరియు నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులతో పాటు క్లబ్ మెంబెర్స్ తదితరులు పాల్గొన్నారు.



## ఓలేశ్వరం శ్రీలక్ష్మి నరసింహస్వామి ఆలయ కమిటీ చైర్మన్ గా గంగాధరి మల్లేష్

### చైర్మన్ గంగాధరి మల్లేష్ ని సన్మానించిన బాత్క అశోక్ యాదవ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : భువనగిరి మండలం అనాజిపురం గ్రామంలో స్వయంభుగా వెలసిన ఓలేశ్వరం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన గంగాధరి మల్లేష్, ఈ సందర్భంగా చైర్మన్గా ఎన్నికైన గంగాధరి మల్లేష్ ను అనాజిపురం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బాత్క అశోక్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు,ఈ సందర్భంగా బాత్క అశోక్ యాదవ్ మాట్లాడుతూ పోలేశ్వరం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు, ఈ కార్యక్రమంలో రాచమల్ల సందీప్, మాకోల్ శివ తదితరులు పాల్గొన్నారు

# స్ఫూర్తి విద్యాసంస్థల్లో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## దేశం సర్వసత్తాక సార్వభౌమత్వ దేశంగా మారిన రోజు - రాపర్తి సురేష్ గౌడ్





రామంతపూర్ వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : 76 వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని, రామంతపూర్ స్ఫూర్తి డిగ్రీ మహిళ కళాశాలలో...... ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్, రాపర్తి సురేష్ గౌడ్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ మన దేశం గొప్ప చరిత్రకు ప్రజాస్వామ్య సూత్రాల నిబద్ధతకు నిదర్శనం అన్నారు, భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటామని అన్నారు, మనలో దేశభక్తిని తట్టి లేపే రోజు అని తెలిపారు, ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

# 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు డెక్స్ బెంచీలు అందజేసిన అల్లూరి నరసింహారెడ్డి

## నిధి ఆస్పటల్ డాక్టర్ కరణ్ రెడ్డి



యాదగిరిగుట్ట, జనవరి26( వార్త మిర్రర్) : 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం రాళ్ల జనగాం గ్రామం ప్రభుత్వ స్కూల్ విద్యార్థులకు డెక్స్ బెంచీలు గ్రామ పెద్దల, స్కూల్ హెడ్మాస్టర్ చంద్రయ్య సహకారంతో మేమున్నాం అంటూ గ్రామానికి చెందిన అల్లూరి నరసింహారెడ్డి, నిధి ఆస్పటల్ డాక్టర్ కరణ్ రెడ్డి జనవరి 26 గణతంత్ర దినోత్సవ సందర్భంగా డెక్స్ బెంచీలు స్కూల్ విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ చంద్రయ్య, ఉపాధ్యాయుల చిరంజీవి, గ్రామపంచాయతీ సెక్రెటరీ పద్మ, స్కూల్ చైర్మన్ పాండురాజు భాగ్యలక్ష్మి, అంగన్వాడి టీచర్ అదేవిధంగా గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



# కిషోర్ యాదవ్ ఆధ్వర్యంలో తార్నాకలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

సికింద్రాబాద్,వార్త మిర్రర్ జనవరి 26.... కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కిషోర్ యాదవ్ ఆధ్వర్యంలో తార్నాక చౌరస్తాలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది,కాంగ్రెస్ నాయకులు నూతన్ క్రాంతి, ఎల్ఎల్బి శ్రీనివాస్, ప్రశాంత్ గౌడ్, పర్వేజ్,బాబా, అశోక్, శైలేందర్ దర్, శేఖర్,అన్వర్, మోహన్, సిద్దులు, విశాల్, తార్నాక యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అనిరుధ్, సాయి యాదవ్, శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దు

## పిఏసిఎస్ డైరెక్టర్ -ఉప్పల కృష్ణ



సంస్థాన్ నారాయణ పూర్, జనవరి 26( వార్త మిర్రర్): ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ అన్నారు. అనంతరం మాట్లాడుతూ దశాబ్ద కాలం బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి ఏ ఒక్కరికి ఒక్క ఇల్లు రేషన్ కార్డు కూడా ఇవ్వని గత ప్రభుత్వం.ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని తెలిపారు.అన్ని గ్రామాల ప్రజలు గ్రామసభలలో అధికారులు చెప్పే విషయాలను పాటిస్తూ అధికారులు సలహాలు సూచనలు తీసుకోవాలని కోరారు.6 ఆరు గ్యారంటీలతో ప్రజల కలను నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం లబ్ధి చెందుతుంది. ప్రతిపక్ష నాయకులు ప్రజలను రెచ్చగొట్టి అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారు ప్రజలని అయోమయానికి గురిచేసి గొడవలకు దారి తీస్తున్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు బయట ప్రజలకు తెలియకుండా వారి అనుకూల వ్యక్తులకు అందించారు.నేడు కాంగ్రెస్ ప్రభుత్వం లబ్ధిదారులను ప్రజలందరి సమక్షంలో గ్రామ సభలో చూపించి అర్హులకు పథకాలు అందేలా చేస్తుందని దీన్ని చూసి తట్టుకోలేక ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేసి ప్రజలను అయోమయ స్థితికి తీసుకొస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇకనైనా ఇలాంటి చర్యలు మానుకోవాలని ప్రతిపక్ష నాయకుల చర్యలను ఖండించారు.




# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

దేవరకొండ జనవరి 26 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణంలోని లయన్స్ క్లబ్ భవనంలో 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం జాతీయ పతాకాన్ని అధ్యక్షులు వస్కుల సత్యనారాయణ ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిఆర్ అంబేద్కర్ సారథ్యంలో రచించబడిన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగంగా కీర్తింప పడుతుందని కొనాయడుతూ , 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు . లయన్స్ మిత్రులకు సరదాగా ఆటల పోటీలు నిర్వహించి విజేతలైన వారికి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ కార్యదర్శి సముద్రాల ప్రభాకర్ కోశాధికారి చిలుకూరి నిరంజన్, ఎం జె ఎఫ్ గాజుల రాజేష్, చీదెళ్ల వెంకటేశ్వర్లు, వనం శ్రీనివాసులు,శిరం దాసు కృష్ణయ్య, నీలబుచ్చయ్య, కుంచకూరి లక్ష్మణ్,తిప్పర్తి రుక్మారెడ్డి లకుమారపు మల్లయ్య, కర్నాటి పురుషోత్తం కర్నాటి గోవర్ధన్, బెజవాడ నరేందర్, అవునూరి వెంకటేశ్వరరావు, దినేష్, సముద్రాల ఆనంద్, నీల రవికుమార్, శివకుమార్, బాలరాజు , హరి, తదితరులు పాల్గొన్నారు.




# వైభవోపేతంగా 76వ గణతంత్ర వేడుకలు

## ::: ముఖ్యఅతిథిగా ముచ్చర్ల జనార్దన్ రెడ్డి

కల్వకుర్తి ఊర్కొండ జనవరి 26 వార్త మిర్రర్ ప్రతినిధి:-ఊర్కొండ మండల కేంద్రంలో గణతంత్ర దినోత్సవం అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర నాయకులు, నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు, ముచ్చర్ల జనార్దన్ రెడ్డి పాల్గొనడం జరిగింది... జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ యావత్ భారతదేశం జరుపుకునే అతిపెద్ద పండగ గణతంత్ర దినోత్సవం కులం మతం ప్రాంతం అనే భేదాభిప్రాయాలు లేకుండా అందరూ జరుపుకునే పండగఅని, అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్"బోధించు-సమీకరించు- పోరాడు"అనే సిద్ధాంతాన్ని మరోసారి గుర్తు చేశాడు. దేశంలో బడుగు బలహీన వర్గాల వారు అభివృద్ధి చెందాలని అంబేద్కర్ ఆకాంక్షించారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం మనకు అందించారని,ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ ముచ్చర్ల లక్ష్మారెడ్డి,మండల అధ్యక్షుడు కే రాజేందర్ గౌడ్, మాజీ అధ్యక్షులు ఆంజనేయులు,పరశురాం, బ్రహ్మాచారి,శివశంకర్,వెంకట్ రెడ్డి,మరియు జిల్లా నాయకులు మండల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

# జిల్లా డీసీపీ రాజేష్ చంద్ర కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన భూక్యా సంతోష్ నాయక్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : యాదాద్రి భువనగిరి జిల్లా డిసిపి రాజేష్ చంద్రకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన లంబాడి హక్కుల పోరాట సమితి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్ ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ డిసిపి ఈ జిల్లాకి ఇన్చార్జి తీసుకున్నప్పటి నుండి లాండ్ ఆర్డర్ ని సక్రమంగా నిర్వహిస్తూ అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తున్నందుకు అదేవిధంగా జిల్లాలో ఎలాంటి ఆసంగటిత కార్యక్రమాలు జరగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణలో ఉంటూ సాధారణ ప్రజలకు కూడా అందుబాటులో ఉంటున్న ఇలాంటి ఆఫీసర్ కి యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలు రుణపడి ఉంటారనీ తెలియజేశారు, భవిష్యత్తులో తమ సేవలను మరింత బలోపేతం చేయాలని, భవిష్యత్తులో అత్యున్నత స్థానాన్ని చేరుకోవాలని భగవంతుని కోరుకుంటున్నామని తెలియజేశారు



# కీ,శే ఉప్పల సత్తయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : యాదాద్రి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉప్పల శ్రీనివాస్ తండ్రి ఉప్పల సత్తయ్య అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ నారాయణపూర్ గ్రామానికి విచ్చేసి, ఉప్పల శ్రీనివాస్ ని ఓదార్చే కీ,శే సత్తయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో పాశం కృష్ణ యాదవ్, మాజీ సర్పంచ్ ఏర్పుల అంజమ్మ, విద్యార్థి విభాగం నాయకుడు గుండమల్ల సతీష్, పాలకూరల గిరి గౌడ్, చిలువేరు బుగ్గ రాములు, పాశం రాము యాదవ్, తదితరులు పాల్గొన్నారు

# రీజనల్ రింగ్ రోడ్డు భూమి విస్తరణలో మార్పు కోసం మా పోరాటం ఆగదు: డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

## పైళ్ల శేఖర్ రెడ్డి నాయకత్వంలో భువనగిరి గడ్డపై మరిన్ని పోరాటాలకు సిద్ధం



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : యాదాద్రి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలో ని కలెక్టర్ కార్యాలయం వద్ద, రీజనల్ రింగ్ రోడ్డు భూమి విస్తరణలో మార్పు కోసం చేపట్టిన రైతు మహాధర్నా కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు, సామాజికవేత్త, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ రీజనల్ రింగ్ రోడ్డు భూమి విస్తరణలో మార్పు కోసం ఎన్ని పోరాటాలకైనా సిద్ధమని అన్నారు, పైళ్ల శేఖర్ రెడ్డి నాయకత్వంలో మరెన్నో పోరాటాలకు శ్రీకారం చుడతామని తెలిపారు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని హామీలతో ప్రజలను మోసగించిన విషయంలో ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను ఇంటింటికి తెలియపరుస్తామని అన్నారు, స్థానిక ఎన్నికల్లో లబ్ధి పొందడానికి కాంగ్రెస్ పార్టీ రేషన్ కార్డుల పేరుతో, ఇందిరమ్మ ఇండ్లతో, ఇందిరా భరోసాతో, అప్లికేషన్లతో తెలంగాణ ప్రజలను మోసం చేయడానికి ఇదొక కొత్త కుట్ర అని అన్నారు, గత ఎంపీ ఎన్నికల్లో మోసం చేసి, ఇప్పుడు స్థానిక ఎన్నికల్లో మరొకసారి , తెలంగాణ ప్రజలను ముచ్చటగా మూడవసారి మోసం చేయడానికి కాంగ్రెస్ పార్టీ కుట్ర పొందిందని అన్నారు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



# ప్రజాస్వామ్య వ్యవస్థ అమల్లోకి వచ్చిన శుభదినం- రాజ్యాంగ రూపకర్తలను స్మరించుకుందాం

## కురుమ యువ చైతన్య జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ కురుమ

యాదాద్రి భర్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో కురుమ సంఘం కార్యాలయంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు, కురుమ యువ చైతన్య జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ కురుమ ఆధ్వర్యంలో 76 వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని, జాతీయ జెండాను ఎగరవేశారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ అపార త్యాగాల ఫలితంగా సిద్ధించిన స్వాతంత్ర్యాన్ని పరిపూర్ణం చేసి, జాతీయ సమైక్యతను, సమగ్రతను సంరక్షిస్తూ, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తోంది భారత రాజ్యాంగం. ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజలే ఎన్నుకొనేలా.. ప్రజాస్వామ్య వ్యవస్థ అమల్లోకి వచ్చిన శుభదినం నేడు. రాజ్యాంగ రూపకర్తలను స్మరించుకుంటూ.. యాదాద్రి జిల్లా ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలి పారు, ఈ కార్యక్రమంలో తాజ్పూరి గ్రామ శాఖ కురుమ సంఘం నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# దేవరకొండ జడ్పీహెచ్ఎస్ స్కూల్లో విద్యార్థిని చితకబాదిన మాస్టారు

**విచక్షణారహితంగా కొట్టడంతో రెండు చేతులకు వాతలు**

**అసభ్యకరంగా మాట్లాడడం**
**దూషించడం విద్యార్థులను తన్నడం ఆయనకే చెల్లింది**

**విషయం బయటకు**
**పొక్కకుండా విద్యార్థి సంఘాలకు దండాలు దస్కాలు**

**ఇలాంటి ఉపాధ్యాయులు**
**మాకొద్దు మహాప్రభువు అంటున్న విద్యార్థులు**

**ఉన్నతాధికారులు ఇలాంటి ఉపాధ్యాయులపై**
**చర్యలు తీసుకోవాలని కోరిన విద్యార్థులు**






దేవరకొండ జనవరి 26 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణంలో స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్లో విద్యార్థిని చితకబాదిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన చోటు చేసుకుంది. విషయం బయటకు పోకుండా విద్యార్థి సంఘాలతో దండాలు దస్కాలు పెట్టి విషయం బయటకు పోకుండా జాగ్రత్త పడ్డ ఉపాధ్యాయులు. దేవరకొండ పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్లో పీఏ పల్లి మండలం చింతల్ తండా కు చెందిన రామావత్ శశి జిల్లా పరిషత్ హై స్కూల్ లో పదవ తరగతి చదువుతున్నాడు. పాఠశాలలో శుక్రవారం నాడు హాస్టల్ నుండి పాఠశాల కి వెళ్ళిన విద్యార్థి పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేస్తున్న పండరీనాథ్ పాఠశాలకు సరిగా హాజరు కావడం లేదని విద్యార్థిపై విచక్షణారహితంగా ఇష్టం వచ్చినట్లు కొట్టడంతో చేతులపై శరీరం తేలిపోయింది. దెబ్బలు తిన్న శశి వెంటనే విద్యార్థి సంఘాలను ఆశ్రయించగా విద్యార్థి సంఘాలతో పాఠశాల ఉపాధ్యాయ బృందం చర్చించి మళ్లీ ఇలాంటి సంఘటనలు కులాల పునరావృతం కావని విషయం బయటికి పోకుండా విద్యార్థి సంఘాలకు దండాలు దస్కాలు పెట్టి జాగ్రత్త పడ్డారు. శనివారం నాడు ఇదే విషయమై పాఠశాల విద్యార్థిని అడగగా రామావత్ శశి స్పందిస్తూ గతంలో కూడా ఇదే విధంగా దురుసు ప్రవర్తనతో తమను శుక్రవారం నాడు కావాలనే కర్రతో చేతులపై ఇష్టానుసారంగా కొట్టాడని గతంలో కూడా అనవసరమైన వాటికి కోపంతో రగిలిపోయి కొడుతున్నాడని బూతులు తిడుతూ అసభ్యకరంగా మాట్లాడడం విద్యార్థులను వెనుక నుండి తన్నడం ఇలా చాలా జరిగాయని ఆ విద్యార్థి వాపోయాడు. ఈయన వ్యవహార శైలి విద్యార్థులపై మరింత కఠినంగా ఉంటుందని గతంలో కూడా ఈ ఉపాధ్యాయుడు విచక్షణ రహితంగా కొట్టడంతో పాఠశాలలో ఒక విద్యార్థి పాఠశాలకు హాజరు కావడం లేదని స్థానిక విద్యార్థులు తెలిపారు. చదువు చెప్పాల్సిన మాస్టారే విద్యార్థులను అసభ్యకరంగా మాట్లాడుతూ అసభ్య పదజాలంతో తిట్టడం విద్యార్థుల పట్ల కనీసం ప్రేమ ఆప్యాయత లేకున్నా విద్యార్థులు ఉపాధ్యాయుడు అన్న గౌరవం ఇచ్చినప్పటికీ సదరు ఉపాధ్యాయుడు ఆ గౌరవాన్ని ఉంచుకోవడంలేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఉపాధ్యాయుని పట్ల ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఇలాంటి ఉపాధ్యాయులు పాఠశాలలో ఉంటే విద్యార్థులు మరింత ఆందోళన చెందుతారని మరింత మంది విద్యార్థులకు ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం అవుతాయని ఇలాంటి ఉపాధ్యాయుని వెంటనే తొలగించాలని విద్యార్థులు ఉన్నతాధికారులను కోరారు.. ఇదే విషయమై విద్యార్థులు ఆయా విద్యార్థి సంఘాలకు తెలియజేసిన విద్యార్థి సంఘాల ఎదుట తనకేమీ తెలియదు అంటూ ఈ ఒక్కసారికి తనను క్షమించాలని మరల ఇట్లాంటి సంఘటనలు పునారావృతం కాకుండా చూసుకుంటానని పాఠశాల ప్రధానోపాధ్యాయుల సమక్షంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల బృందం విద్యార్థి సంఘాలను వేడుకున్న సంఘటన కూడా శుక్రవారం నాడు చోటు చేసుకుంది. ఇదే విషయమై పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ను వివరణ కోరగా నిర్లక్ష్యంగా సమాధానం ఏకపదంతో సంబోధిస్తూ అక్కడ ఎటువంటి సంఘటన జరగలేదని ఒకవేళ జరిగిన ఆ ఉపాధ్యాయిని మందలించామని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. ఇంత జరుగుతున్న ఇదేంటి అని ప్రశ్నించగా ఎప్పుడో శుక్రవారం నాడు జరిగిన విషయం ఇప్పుడు మీరేం చేస్తారని దీని పెద్దదిగా చేయవద్దంటూ ఆయన నిర్లక్ష్యంగా మాట్లాడుతూ ఫోన్ కట్ చేశారు.



## మిర్యాలగూడలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవం

మిర్యాలగూడ , జనవరి 26:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ డివిజన్ లో 76వ గణతంత్ర దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక కోర్టు సముదాయంలో ఐదో అదనపు జిల్లా జడ్జి జి. వేణు, పోలీసు సబ్ డివిజన్ లో డిఎస్పి రాజశేఖర్రాజు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎన్.హరిబాబు, మున్సిపాలిటీలో కమిషనర్ ఎండీ.యూసుఫ్, మండల పరిషత్ లో ఎంపిడిఓ శేషగిరిశర్మ, వ్యవసాయశాఖ డివిజన్ లో ఏడిఏ దేవ్ సింగ్, పశువైద్యశాలో అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ శంకర్ రావు, ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్. శ్రీనివాస్, వైద్యారోగ్య శాఖ డివిషన్లో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ గీతావని, ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టులో పిఓ రేఖల మమత, విద్యుత్ డివిషన్లో డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాస్ సుధీర్ కుమార్, ప్రభుత్వ కెఎన్ఎం డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ భీమార్జునరెడ్డి, బిఆర్ఎస్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి నల్లమోతు భాస్కర్ రావులు జాతీయ పతాకాలను ఎగురవేశారు. మిఠాయిలు పంపిణీ చేశారు.



## మానవత్వం చాటుకున్న మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ. లక్ష్మీనరసింహారెడ్డి మోత్కూర్ చిల్లింగ్ సెంటర్లో గాయపడ్డ కార్మికునికి 25 వేల ఆర్థిక సహాయం అందజేత

మోత్కూర్ వార్త మిర్రర్ ప్రతినిధి : నార్ముల్ మదర్ డైరీ మోత్కూరు చిల్లింగ్ సెంటర్లో విధులు నిర్వహిస్తున్న కార్మికుడు ఏ.రామ్ రెడ్డి ఇటీవలే గాయపడ్డ విషయం తెలుసుకున్న మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ .లక్ష్మీనరసింహారెడ్డి కార్మికుని ఇంటికి వెళ్లి 25వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ రామ్ రెడ్డికి అండగా ఉంటానని, అధైర్య పడవద్దని, మనోధైర్యం చెప్పారు ఈ కార్యక్రమంలో లక్ష్మీనరసింహారెడ్డి తో పాటు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పి రమేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కే యాకోబ్ రెడ్డి నాయకులు జి మల్లేశం, కొండా సోములు మోత్కూర్ చిల్లింగ్ సెంటర్ మేనేజర్ ఉమామహేశ్వర్ సిబ్బంది జె శ్రీనివాస్, వై కిరణ్ లు పాల్గొన్నారు.




## వైభవోపేతంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు.. ఘనంగా వీడ్కోలు సన్మానం

కల్వకుర్తి జనవరి 26 వార్త మిర్రర్ ప్రతినిధి:-కల్వకుర్తి పట్టణంలోని బిజెపి కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు బిజెపి నాయకులు ఘనంగా జరుపుకున్నారు.కల్వకుర్తి బిజెపి మున్సిపాలిటీ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్ జాతీయజెండా ఎగరవేశారు. కార్యక్రమంలో కల్వకుర్తి బిజెపి మండల శాఖ అధ్యక్షులు మట్ట నరేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.తదనంతరం కల్వకుర్తి పట్టణ బిజెపి మాజీ అధ్యక్షులు బోడ నరసింహకి ఘనంగా వీడ్కోలు సన్మానం చేశారు...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన బిజెపి పార్టీకి,సహకరించిన నాయకులకు,కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బండేల రామచంద్రారెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా నాయకులు గుర్రాల రాంభూపాల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు నీరు కంటి రాఘవేందర్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య కృష్ణ గౌడ్,జిల్లా కార్యవర్గ సభ్యులు నరెడ్ల శేఖర్ రెడ్డి, ఓబీసీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకూర్ల రవిగౌడ్,జిల్లా కౌన్సిల్ మెంబర్ బృంగి వివేకానంద, జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి నరేష్ చారి, నాయకులు పెద్దారి విజయ్, వాగులదాస్ నరేష్ గౌడ్,కొల్లూరి శ్రీధర్,గిద్ది నర్సిరెడ్డి, గణేష్,లక్ష్మీ నరసింహ,సాయి, అరవింద్, మహేష్, ఏబీవీపీ ప్రశాంత్ యాదవ్, శ్రీను,మహేష్, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకుందాం

### ::: సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి

దేవరకొండ జనవరి 26 వార్త మిర్రర్ : 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సిపిఐ దేవరకొండ పల్లా పర్వత్ రెడ్డి భవన్ లో భారత రాజ్యాంగ నిర్మాత డా?? బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం జాతీయ జెండా ఆవిష్కరించిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి అనంతరం వారు మాట్లాడటం జరిగింది ఈ కార్యక్రమం పట్టణ కార్యదర్శి జూలూరి వెంకట్రాములు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు, మండల కార్యదర్శులు పార్లపల్లి కేశవరెడ్డి, దేప సుదర్శన్ రెడ్డి, నూనె రామస్వామి,తిప్పర్తి విజేందర్ రెడ్డి,యాసాని పాండురంగారెడ్డి,వలమల్ల ఆంజనేయులు,మండల కార్యవర్గ సభ్యులు పల్లా రంగారెడ్డి,నీలా వెంకటయ్య, ఎండి మైనోద్దీన్, మండల కౌన్సిల్ సభ్యులు, పట్టణ శాఖ కార్యదర్శులు,సభ్యులు కాటం పగిల్లా బుచ్చయ్య, తోటపల్లి నాగేష్,గోవర్ధన్, అలామోని మల్లయ్య, ఏషామోని మల్లేష్,లింగంపల్లి వెంకటయ్య, గంగలి పర్వతాలు, రేణిగుంట శ్రీను,కొండోజు ఆనంద చారి,జక్కా కృష్ణారెడ్డి,పుప్పాల గిరి, ఎండి జాకిర్, లింగంపల్లి గిరి,ముడిగా మల్లయ్య, పంగా యాదయ్య ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా స్వామ్యాన్ని కాపాడుకోవల్సిన భాధ్యత మనందరిపై ఉంది: మల్లెల నర్సింగ్‌రావు

సికింద్రాబాద్, వార్త మిర్రర్, జనవరి 26... ప్రజా స్వామ్యాన్ని కాపాడుకోవల్సిన భాధ్యత మనందరిపై ఉందని బిజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల నర్సింగ్రావు పేర్కొన్నారు. నాచారంలోని భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన గణ తంత్ర దినోత్సవ వేడుకలకు మల్లెల నర్సింగ్ రావు పాల్గొని అంబేద్కర్, మహనీయుల చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు రాగిరి మోహన్ రెడ్డి, కురపాక అంజి, బాల్ రాజ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## తార్నాకలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి

సికింద్రాబాద్, వార్తా మిర్రర్.... గణతంత్ర దినోత్స వేడుకల సందర్భంగా ఆదివారం తార్నాక లోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయం వద్ద జాతీయ జెండా ను గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ మోత శోభన్ రెడ్డి ఆవిష్కరించారు. వారితోపాటు స్థానిక కాలనీ వాసులు, జిహెచ్ఎంసి స్వచ్ఛత సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## రాష్ట్ర వంజరి సంఘం ఆద్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ జనవరి 26: తార్నాకలోని తెలంగాణ వంజరి సంఘం ఆధ్వర్యంలో గణతంత్రదినోత్సవ వేడుకల సందర్భంగా సంఘం ప్రధానకార్యదర్శి కాందారి వెంకటేశం జాతీయ జెండాను ఆవిష్కరించారు. సంఘ పూర్వీకుల శిలాఫలాకాలు ఉపాధ్యక్షులు విజయ్ కుమార్ బాబా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంజరి సంఘం అభివృద్ధి, సంక్షేమం కోసం వంజరి సంఘం ఎంతగానో పనిచేస్తుందన్నారు. ముఖ్య సలహాదారులు సాల్వేరు ముతయ్య, కాలేరు సురేందర్, కాలేరు విశ్వనాదం, మైసరి మానిక్ ప్రభు, బానుక ఆంజనేయులు, కరిపే ప్రవీణ్ దేనిక అనీల్, పటేరి రాజుతో పాటు పలువురు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.



## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

కల్వకుర్తి ఊర్కొండ జనవరి వార్త మిర్రర్ ప్రతినిధి:-ఊర్కొండ మండలం ఇప్పపహాడ్ 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు, నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి ఆ గ్రామ పాఠశాల విద్యార్థులకు క్రీడలు తమ సొంత నిధులతో నిర్వహించడం జరిగింది. ఈ క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు బహుమతులను పంపిణీ ఈ బహుమతులను బిజెపి నాయకులు, కానుగుల బుచ్చయ్య,దుబ్బ రాములు, నారన్ సుందర్ రెడ్డి, డి.రాములు మాదిగ, కోండ రమేష్,వంగూరి శ్రీశైలం,ఎకుల చిన్న కృష్ణయ్య,శేశాంక్ రెడ్డి, ద్వారా అందించారు. గ్రామ పెద్దలు, యువజన యువకులు, తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం: బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి

కల్వకుర్తి ఊర్కొండ జనవరి 26 వార్త మిర్రర్ ప్రతినిధి:- ఊర్కొండ మండలం గుడియనిపల్లి గ్రామంలో భీమని జంగయ్య అనారోగ్యంతో బాధపడుతూ అకస్మాత్తుగా మృతి చెందడం జరిగింది. ఈ విషయాన్ని గుడియనిపల్లి గ్రామ బిజెపి కార్యకర్తల ద్వారా తెలుసుకున్న నాయకుడు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి తక్షణమే స్పందించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి ఆత్మ శాంతి చేకూరాలని కోరుకుంటూ తక్షణ సహాయంగా రూ “5000 రూపాయలు అందజేయడం జరిగింది. భవిష్యత్తుల కుటుంబానికి అన్ని రకాలుగా అండగా ఉంటానని అధైర్య పడవద్దు అని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ఆలస్యం ఎస్సీ వర్గీకరణ అమలులో చేయకూడదు

### వెంటనే వర్గీకరణను అమలు చేసి నష్టాన్ని పూడ్చాలి: తాళ్ళ అజయ్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 26... సామాజిక తెలంగాణ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు తాళ్ళ అజయ్ అధ్వర్యంలో “57 ఎస్సీ కులాల – మేధోమథనం”లి కార్యక్రమం ఓయూ లో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా ప్రొఫెసర్ గజవెల్లి ఈశ్వర్,57 ఎస్సీ కులాల రాష్ట్ర అధ్యక్షుడు చింతల రాజలింగం,నాగుల శ్రీనివాస్ యాదవ్,డా.రాజమౌళి, పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ గజవెల్లి ఈశ్వర్ మాట్లాడుతూ సామాజిక వెనకబాటు ఆధారంగా వర్గీకరణ చేయాలని,ఎస్సీ వర్గీకరణ అమలులో ఉప కులాల న్యాయబద్ధమైన వాటాను తేల్చాలని, ఎస్సీ జనాభాకు అనుగుణంగా ఎస్సీ రిజర్వేషన్లను పెంచి వర్గీకరణలో అత్యధికంగా వెనుకబడిన ఉపకులాలకు ఎక్కువ వాటాను కేటాయించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పున అనుసరించి వెంటనే వర్గీకరణ అమలుకు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా జరుగుతున్న వేల గొంతులు – లక్ష డప్పులు కార్యక్రమానికి పూర్తి మద్దతుగా నిలుస్తున్నామని,అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.57 ఎస్సీ కులాల రాష్ట్ర అధ్యక్షుడు చింతల రాజలింగం మాట్లాడుతూ ఎస్సీ ఉప కులాలుగా సామాజిక అనచివేతకు గురి కాబడి మాదిగ, మాలల కంటే అత్యంత వెనుకబాటుకు గురయ్యామని, మందకృష్ణ మాదిగ గారి ఆధ్వర్యంలో జరిగిన ఎమ్మార్పీఎస్, 30 సంవత్సరాల ఉద్యమంలో ఉపకులాలు అన్ని కూడా పాల్గొన్నాయని తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలు ఆలస్యం చేయకుండా వెంటనే అమలుపరచాలని కోరారు. సామాజిక తెలంగాణ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు తాళ్ల అజయ్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను మాదిగ, మాలల కొట్లాటగా చూపించి వర్గీకరణను ఆలస్యం చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని తెలంగాణ ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీ చేసిన ఆలస్యం మూలంగా అనేక మంది అసువులు బాశారు కనుక ఎస్సీ వర్గీకరణ విషయంలో ఆలస్యం చేయకుండా కమిషన్ నివేదికను వెంటనే తీసుకొని వర్గీకరణ అమలు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రకారం చేవెళ్ల డిక్లరేషన్ మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటనకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉండాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో మాదిగ మరియు ఉప కులాల మద్దతు పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపకులాల నాయకులు మంగేష్, పశుపతి, గౌరీ శంకర్, తులసీరామ్,సాలమ్మ, బిక్షపతి, స్వామి,అశోక్ పోషం,వెంకట్ ప్రసాద్ ,రాము, సంపత్,విద్యార్థి సంఘాల నాయకులు లింగంపల్లి మనోజ్, తీగల శివ (బీమ్ ఆర్మీ) బూషిపాక గణేష్ ( ఎం ఎస్ ఓ) సుమంత్ (జార్జి రెడ్డి పి డి ఎస్ యు,) షాగంటి రాజేష్ ఎస్ ఎస్ ఎఫ్, ఉదయ్( ఏఐఎస్ఎఫ్ ) మంద మహేష్, ఉదయ్, మహేష్, నవీన్ రాజ్,హరీష్,మధు,రాము తదితరులు పాల్గొన్నారు



## ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

దేవరకొండ జనవరి 26 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథులుగా దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ హాజరయ్యారు. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను స్థానిక ఎంపీడీవో డానియల్ జాతీయ పతాక ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, సమన్యాయాలను అందించిన రాజ్యాంగాన్ని ఆమోదించి నేటికి 75 వసంతాలు పూర్తయ్యాయని అన్నారు. గణతంత్ర దినోత్సవం కేవలం వేడుకలకు మాత్రమే కాదు.. మన రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలను గురు చేస్తుంది. ఈ రోజున భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు. ప్రతి పౌరుడికి ప్రాథమిక హక్కులతో సాధికారత కల్పిస్తుంది. ఇది మనమందరం గర్వించాల్సిన, గౌరవించవలసిన రోజు. స్వాతంత్ర్యం కోసం పోరాడి మన ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది వేసిన మన స్వాతంత్ర్య సమరయోధుల కృషిని గుర్తించడం కోసం మనలో ప్రతి ఒక్కరి బాధ్యతను ప్రతిబింబించండి. దేశం శాంతి, సమానత్వం, న్యాయంతో అభివృద్ధి చెందుతూనే ఉంది అని ఆయన అన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ శిరాజ్ ఖాన్, పీఏసీఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డీ, మాజీ సర్పంచ్ పున్న వెంకటేష్, వార్డ్ కౌన్సిలర్లు దేవేందర్, పొన్నబోయిన సైదులు, శ్రీను, కాంగ్రెస్ నాయకులు వైయస్ కరుణాకర్, శిరందాసు కృష్ణయ్య, కోతి యుగంధర్ రెడ్డి బిసి తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ నక్క సంజీవ్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## సంస్థాన్‌లో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

సంస్థాన్ నారాయణపూర్ జనవరి 26 :(వార్తమిర్రర్) : నారాయణపూర్ మండల కేంద్రంలోని గణతంత్ర దినోత్సవ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బిఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం, లారీ బిక్షం, బిఆర్ఎస్ నాయకులు పాశం కృష్ణ యాదవ్, మాజీ సర్పంచ్ ఏర్పుల అంజమ్మ, చిలివేరు వెంకులు,చిలువేరు ముత్యాలు, ఎడ్ల సత్తయ్య, రాసాల వెంకటేశం, ఎర్రోళ్ల లింగస్వామి, జక్కడి యాదిరెడ్డి, చిలువేరు కుమార్,చింతకింది ఉషమ్మ, రాచకొండ గిరి, చిలువేరు రమేష్, చిలువేరు వెంకటేష్, బాకారం కృష్ణయ్య, బొమ్మగోని రమేష్, గవ్వల సందీప్, గ్రామ ప్రజలు బల్లెం రామస్వామి, శికిలమెట్ల మాధవి తదితరులు పాల్గొన్నారు.



## రాయికల్ మండల ప్రెస్ క్లబ్ జేఏసీ నూతన పాలక వర్గం ఏకగ్రీవం

వార్త మిర్రర్ జగిత్యాల నియోజకవర్గం ప్రతినిధి జనవరి 26 : జగిత్యాల జిల్లా రాయికల్ మండల ప్రెస్ క్లబ్ జే.ఏ.సి నూతన పాలక వర్గం రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఇట్టి ఎన్నికల్లో మండల ప్రెస్ క్లబ్ జేఏసీ అధ్యక్షులు గా వాసరి రవి, ప్రధాన కార్యదర్శి గా కడకుంట్ల జగదీశ్వర్, కోశాధికారిగా మచ్చ శేఖర్, ఉపాధ్యక్షులుగా చింతకుంట సాయికుమార్, నాగిరెడ్డి రఘుపతి, సంయుక్త కార్యదర్శి గంగాధర్ సురేష్, సాంస్కృతిక కార్యదర్శిగా ఏద్దండి ముత్యపు రాజు, నిజనిర్ధారణ కమిటీ సభ్యులుగా సింగిడి శంకర్, నాగమల్ల శ్రీకర్, పటేల్ నరేందర్ రెడ్డి, గుర్రాల వేణు, ఎండి ముజాఫర్, బోంగోని శ్రీనివాస్, బొమ్మ కంటి వెంకటరమణ, సయ్యద్ రసూల్, ఎనుగంటి రవి, కార్యవర్గ సభ్యులుగా కల్లెం శ్రీనివాస్, అనుపురం లింబాద్రిగౌడ్, ఇమ్మడి విజయ్ కుమార్, బొమ్మకంటి నాగరాజు,తిరుమల శంకర్ మిగితా సభ్యులు అందరూ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.నూతన పాలక వర్గం సభ్యులను వివిధ పార్టీల నాయకులు,అధికారులు అభినందించారు.



## రాయికల్ ఏఎస్సై కు అతి ఉత్కృష్ట సేవా పథకం

వార్త మిర్రర్ జగిత్యాల నియోజకవర్గం ప్రతినిధి జనవరి 26 : విధుల్లో ఉత్తమ సేవలకు గాను రాయికల్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్సై దేవేందర్ నాయక్ కు 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చేతుల మీదుగా కేంద్ర హెూంశాఖ అతి ఉత్కృష్ట సేవా పథకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాయికల్ ఎస్సై సిహెచ్.సుధీర్ రావు, పోలీస్ సిబ్బంది పలువురు అభినందించారు.



## మూడు ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ఓయూ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జాతీయ జెండాను ఎగురవేసిన విసి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 26 ....76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మూడు ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో నాన్ టీచింగ్ హెూం లో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథి ఉపకులపతి సీనియర్ ఆచార్య కుమార్ మ్లొలుగర%శీ% హాజరై జెండా ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వైస్ ఛాన్సర్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పట్ల తనకు ఖచ్చితమైన అవగాహన ఉందని తాను బిజీగా ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. క్రింది స్థాయి ఉద్యగి నుండి ప్రతి ఒక్కరిని గౌరవిస్తానని ప్రతి ఒక్కరు “సెల్ఫ్ పనిష్మెంట్ డిసిప్లిన్ ఇంపోజ్‌లి” చేసుకోవాలి అలాగే ప్రతి నెల ఒకటో తేదీ పని దినం ఉంటే అదే రోజు జీతాలు ఇప్పిస్తానని ఒకవేళ ఆరోజు సెలవు దినం అయితే మరుసటి పనిదినం రోజున ఇస్తామని హామీ ఇవ్వడంతో పాటు తాను ఉద్యోగుల పక్షపాతి అని చెప్పారు. విశ్వవిద్యాలయం ప్రతిష్టను ప్రపంచ పటంలో ఉన్నతస్థాయిలో ఉంచే విధంగా తాను పని చేస్తున్నానని ఎవరికైనా విశ్వవిద్యాలయం ఉన్నతికై కొత్త ఆలోచనలు,వ్యూహాలు ఉంటే తనతో పంచుకోవాలని తెలిపారు. నేటికి ఉపకులపతిగా బాధ్యతలు చేపట్టి వంద రోజులు పూర్తిచేసుకున్నాని గుర్తు చేశారు. అందరం కలిసికట్టుగా పనిచేసి విశ్వవిద్యాలయానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈకార్యక్రమ%శీ%లో రిజిస్ట్రార్, జి. నరేష్ రెడ్డి, ఆచార్య జితేందర్ కుమార్ నాయక్,ఓయస్డి టు వి.సి., మూడు ఉద్యోగ సంఘాల అధ్యక్షులు కె.భీమయ్య, నాగరాజు రావు, శివశంకర్, ప్రధాన కార్యదర్శులు రవి,విజయ్ కుమార్,అక్బర్ బేగ్, నాయకులు శంకరయ్య, అశోక్ కుమార్,భూమా రావు, శంకర్ నాయక్,యూసుఫ్, రాకేష్, జలీల్,సరోజ, సాంబయ్య,బిక్పపతి, ఖలీల్, రాజేశ్వర్ రావు,గోపాల్, రాజేష్,మెహతాబ్, మల్లేష్, మాజీ నాయకులు, పర్మినెంట్, టైం స్కేల్, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.



## కోరుట్ల ఎలక్ట్రీషియన్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా బెజ్జంకి కృష్ణారెడ్డి

కోరుట్ల వార్త మిర్రర్ జనవరి 26 : కోరుట్ల ఎలక్ట్రిషన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో రిపబ్లిక్ డే రోజున బెజ్జంకి కృష్ణారెడ్డి నీ గౌరవ అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గంగా నర్సయ్య, అన్నం యాదగిరి, రాజు ముదిరాజ్, లక్ష్మీపతి, రామ్ కుమార్, రవి రామకోటి, మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు. గౌరవ అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు, సంఘ సభ్యులకు కృతజ్ఞతలు బెజ్జంకి కృష్ణారెడ్డి తెలిపినారు.




## తేనెటీగల పెంపకంపై శిక్షణ కార్యక్రమం

వార్త మిర్రర్ జగిత్యాల నియోజకవర్గం జనవరి 26 : ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం పొలాస లో శని వారం రోజున అల్లీపూర్ రైతు ఉత్పత్తి దారుల కంపని లిమిటెడ్ రైతులు లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏ.డి.ఆర్ డాక్టర్ శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్బంగా ఏ.డి. ఆర్.డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ డి. రజని, డాక్టర్ వి.రత్నాకర్, శ్రీమతి స్వాతి, రంజిత్ మాట్లాడుతూ రైతులు వ్యవసాయం తో పాటు తేనేటీగల పెంపకం చేపట్టి అధిక దిగుబడులు పొదలన్నారు. తేనే టీగలు పంటలలో పరపరాగ సంపర్కం చేయడంలో ఉపయోగపడతాయన్నారు. తేనెటీగల పాత్ర వాటి సంరక్షణ, సస్యరక్షణ మరియు ప్రభుత్వ పరంగా లభించే ప్రోత్సాహకాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో అల్లీపూర్, కిష్టంపేట, ఆలూరు నుండి సుమారు 25 మంది రైతులు ఆసక్తి తో హాజరయ్యారు.



## ధర్మజాగరణ సమితి ఆధ్వర్యంలో భారతమాత పూజోత్సవం

వార్త మిర్రర్ జగిత్యాల నియోజకవర్గం ప్రతినిధి జనవరి 26 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట గ్రామంలో ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో భరతమాత పూజా కార్యక్రమం శనివారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మజాగరణ ప్రముఖ్ సురేందర్ మాట్లాడుతూ మన హిందూ సంస్కృతి సంప్రదాయాలను ధర్మజాగరణ ద్వారా జాగృతం చేసి సనాతన ధర్మాన్ని కాపాడాలని వారు అన్నారు. హిందువులలో చైతన్యం నింపేందుకే గ్రామ గ్రామాన భారతమాత హారతి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో తిరుమల గంగారెడ్డి, భోగ గోపి, ఆకుల శ్రీనివాస్, భోగ హరి కృష్ణ, కొమురవెల్లి శరత్, భోగ సంతోష్, పొట్టవత్తిని గంగాధర్, ఆడెపు నరేందర్, ఏనుగంటి నవీన్, ఆడెపు మధుకృష్ణ, వంగరి రమేష్, పూదరి శ్రీనివాస్, తిరుమల శంకర్, జోగినిపెల్లి తిరుపతి గౌడ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఓటు నీదే కావచ్చు కానీ అది మనదేశ బావిషత్తు :: మాజీ ఎంపీటీసీ సభ్యులు గోవిందుల లావణ్య జలపతి

వార్త మిర్రర్ జగిత్యాల నియోజకవర్గం ప్రతినిధి జనవరి 26 : జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం లక్ష్మీపూర్ గ్రామంలో జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా గోవిందుల జలపతి మాట్లాడుతు ఓటు ను అమ్ముకోవడం అంటే మన దేశ బావిషత్తును తాకట్టు పెట్టడమే. 76 సంవత్సరాల స్వాతంత్ర్య భారతంలో ఇంకా పేదరికంలో మగ్గుతున్నామంటే దానికి కారణం మన ఓటు హక్కును మనము సరిగా వినియోగించుకోక పోవడం వలనే. మహా కవి కాళోజి అన్నట్టు నాయకుడు ఏపార్టీ వాడో కాదు, ఏ పాటి వాడో అని గుర్తించి ఓటు హక్కు వియోగించుకోవాలి. కుల, మత, వర్ణ, వర్గాలకు అతీతంగా మరియు నాయకులు చెప్పే ప్రలోభాలకు లొంగకుండా గ్రామ స్థాయి నుండే దేశ అభివృద్ధిని కాంక్షించే నాయకులను ఎన్నుకోవాలని గ్రామస్తులకు చూచించారు. ఇట్టి కార్యక్రమంలో బి.ఎల్.ఓ లు స్వప్న, తిరుమల, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూర్ణ చందర్, ఉపాధ్యాయులు రమేష్, రుహినా, దుర్గాదేవి, గాయిత్రి, శ్రీలత, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఓలా బైక్ షోరూం ప్రారంభించిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ జనవరి 26 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణంలోని మహబూబ్నగర్ రోడ్ లో ఏర్పాటు చేసిన ఓలా బైక్ షోరూంను ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రిక్ స్కూటర్‌లు ప్రస్తుత కాలంలో ముఖ్యమైన వాహనాలుగా మారాయి అని ఇవి ఎకోలాజికల్‌గా, వాయు కాలుష్యాన్ని తగ్గించడంలో సహాయపడతాయి అని వారు తెలిపారు.వాటిలో పర్యావరణానికి హానికరం కాని విద్యుత్తు శక్తి ఉపయోగిస్తుంది అని ఇది పెట్రోల్ లేదా డీజిల్ వాహనాలతో పోలిస్తే చాలా కొంతమేర పర్యావరణాన్ని కాపాడుతుంది అని ఆయన అన్నారు. మరొక ప్రయోజనం వాటి తక్కువ నిర్వహణ వ్యయం,ఎలక్ట్రిక్ స్కూటర్‌లతో మీరు నగరాలలో వేగంగా, సులభంగా ప్రయాణించవచ్చు, ట్రాఫిక్ సమస్యలను ఎదుర్కోవడంలో సహాయపడతాయి అని ఇవి నిశబ్దంగా పనిచేస్తాయి అని శబ్ద కాలుష్యాన్ని తగ్గిస్తాయి అని అదనంగా, తక్కువ ధర, ద్రవ్య ఉత్పత్తులు, ఇంధన ఖర్చులు లేకపోవడం వంటి ప్రయోజనాలు వినియోగదారులకు ఎక్కువ ఆకర్షణను కలిగిస్తున్నాయి అని ఆయన అన్నారు. వారితో యాజమాని రామవత్ బాబూరాం, డాక్టరు శంకర్ నాయక్, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మాజి సర్పంచ్ లక్పతి నాయక్,యువ నాయకులు బాబు రామ్ నాయక్, సుభాష్ నాయక్,ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన విభాగ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు రాజ్యాంగ లక్ష్యాలను తెలుసుకోవాలి: సబ్ కలెక్టర్ అమిత్ నారాయన్

**బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి: ఎమ్మెల్యే బి ఎల్ ఆర్.**

**విద్యార్థిని విద్యార్థులు డ్రగ్స్,ఈవ్ టీజింగ్ దూరంగా ఉండాలి. డీఎస్పీ రాజశేఖర్ రాజు**





మిర్యాలగూడ, జనవరి 26 :-(వార్తమిర్రర్) : మిర్యాలగూడ పట్టణంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ బకాల్ వాడ ఉన్నత పాఠశాలలో జరిగిన 76 వ గణతంత్ర దినోత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ , శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, డి. ఎస్.పి రాజశేఖర్ రాజు పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. తదుపరి సబ్ కలెక్టర్ అనిత నారాయణ మాట్లాడుతూ విద్యార్థులు రాజ్యాంగ లక్షణాలు తెలుసుకొని, రాజ్యాంగంలో ఉన్న మౌలిక సూత్రాలు తెలుసుకొని, ఉన్నత విద్యలో ఎదుగుతూ వాటి సాధన కోసం కృషి చేయాలని కోరారు. స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా విద్యార్థులు, పౌరులు అందరూ ఆ రాజ్యాంగ లక్ష్యాల రూపకల్పనలో బాబాసాహెబ్ అంబేద్కర్ కలలుగన్న, ఆశయాలను సాధించడం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. మిర్యాలగూడ డిఎస్పి కే రాజశేఖర్ రాజు ఎన్సీసీ విద్యార్థుల గౌరవ వందనం స్వీకరిస్తూ విద్యార్థులు ఎన్సిసి లో చేరడం వల్ల క్రమశిక్షణ అలవాడతోందని, శారీరక ,మానసిక ఎదుగుదలకు దోహదపడుతుందని అభినందించారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించినటువంటి వివిధ సాంస్కృతిక క్రీడా, వ్యాసరచన, పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు పాఠశాల సహోపాధ్యాయులు కస్తూరి ప్రభాకర్ అందించిన 25 వేల ఆర్థిక సహకారంతో దాదాపు 300 మంది విద్యార్థులకు బహుమతులను ఎమ్మెల్యే బి ఎల్ ఆర్, సబ్ కలెక్టర్, డి.ఎస్.పి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి అధ్యక్షత వహించగా పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు మాధవి, శ్రీనివాసరావు, మక్లా నాయక్, అజ్మత్ ఖాన్, వెంకయ్య, పీడీ,సైదులు, శ్రీనివాస్ రెడ్డి తదితరుల నేతృత్వంలో విద్యార్థిని విద్యార్థులు జాతీయ పతాకాన్ని సమున్నతంగా ఆవిష్కరించి, వివిధ సంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలతో గణతంత్ర దినోత్సవాన్ని అతిథుల సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.



## తెలంగాణ పెద్దన్న రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో మెట్టుగూడ డివిజన్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 26 ...రాజేశ్ గౌడ్ ( తెలంగాణ పెద్దన్న ) ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం వేడుకలు ఆదివారం మెట్టుగూడ డివిజన్ విజయపురి కాలనీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేష్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయులను స్మరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ రాంచందర్, మూల్ సింగ్ , జె. వేణుగోపాల్ పట్నాయక్ , విజయ్, నాగేందర్, విజయపురి వాసులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎన్ ఎఫ్ సి లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



కాప్రా,వార్త మిర్రర్,జనవరి 26:అను ఇందన సంస్థలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఎన్ ఎఫ్ సి చీఫ్ ఎగ్జిక్యూటివ్ డాక్టర్ కోమల్ కపూర్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.కమాండెంట్ సిఐఎస్ఎఫ్ సమక్షంలో చీఫ్ ఎగ్జిక్యూటివ్ పరేడ్‌ను తనిఖీ చేశారు.సిఐఎస్ఎఫ్,ఎన్ ఎఫ్ సి ఫైర్ సర్వీసెస్,స్కూల్ పిల్లల బృందం ద్వారా మార్చి పాస్ట్ నిర్వహించారు.వేడుకల సందర్భంగా ఎన్ ఎఫ్ సి ఫైర్ సర్వీస్ సిబ్బంది డాగ్ స్క్వాడ్,స్పెషల్ టాస్క్‌ఫోర్స్ డ్రిల్ ప్రదర్శించారు.ఎన్ ఎఫ్ సి చీఫ్ ఎగ్జిక్యూటివ్ సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు.అణు ఇంధన విభాగం ముఖ్యంగా న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ చేసిన అభివృద్ధి కార్యకలాపాలు,విజయాలు,దేశంలో సైన్స్, టెక్నాలజీపై తాజా పరిణామాలను వివరించారు.డాక్టర్ కపూర్ పాఠశాల విద్యార్థులను వారి చదువులో ఉన్నత స్థాయికి చేరుకోవడంలో కష్టపడాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమంలో పలువురు పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# జర్నలిస్ట్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**మద్దతుగా నిలిచిన జర్నలిస్ట్ మిత్రులు.. పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు**




వార్త మిర్రర్ జగిత్యాల నియోజకవర్గం ప్రతినిధి జనవరి 26 : జగిత్యాల జిల్లా రాయికల్ పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్ పెక్టర్ అఫ్ పోలీస్ సుధీర్ రావు కు బాధిత జర్నలిస్ట్ చింతకుంట సాయికుమార్ తో పాటుకు మద్దతుగా జర్నలిస్ట్ శ్రేణులు పిర్యాదు పత్రం సమర్పించారు. ఇట్టి సందర్భంగా జర్నలిస్ట్ జె ఎ సి ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్, కోశాధికారి మచ్చ శేఖర్, సీనియర్ జర్నలిస్ట్ లు, ఎండి. ముజాఫర్, సింగిడి శంకర్ లు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్ట్ సాయికుమార్ పై దాడి చేసిన వ్యక్తులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. తేదీ 24- 01-2025 నాడు అనగా రాత్రి 11 గంటల సమయం నుండి 11-30 మధ్యలో బయట కుక్కల అరుపు లు బాగా ఉండడంతో ఏంటిదో చూద్దాం అని గేట్ తీసుకోని బయటకు వచ్చిన ఆయన పై బైక్ మీద వచ్చి మొహానికి మాస్క్ ధరించిన ముగ్గురు వ్యక్తులు అతని పై రాడ్డు లతో దాడి చెయ్యగా అతనికి గాయం అయ్యింది. జర్నలిస్ట్ లను మనిషి కంగా, శారీరకంగా దెబ్బ తీసే ఇలాంటి దాడులు అన్యాయం అని, పోలీసులు విచారణ త్వరితగతిన చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ రసూల్, వాసం లింబద్రి, నాగిరెడ్డి రఘు, గంగాధర సురేష్, మహమ్మద్ రషీద్, మలావత్ వెంకటేష్, ఉమ్మడి విజయ్ కుమార్, యాచమనెని కిరణ్ రావు ఏనుగంటి రవి, అనుపురం లింబద్రి గౌడ్, మహ్మద్ షకీర్, గన్నవరం గంగాధర్, కొండ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



## తార్నాక టీజేఏసీ కార్యాలయం వద్ద ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 26... గణతంత్ర దినోత్సవ సందర్భంగా తార్నాక టీజేఏసీ కార్యాలయం నందు జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ హైదరాబాద్ జిల్లా చైర్మన్, ఏకలవ్య గ్లోబల్ ఫెడరేషన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ జిల్లా ప్రచార కమిటీ కో.. ఆర్డినేటర్ శ్రీరామ్ శివ కుమార్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయులను స్మరించుకున్నారు. ఏకలవ్య గ్లోబల్ ఫెడరేషన్ హైదరాబాద్ జిల్లా వైస్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవరాయ సుధాకర్, టీజేఏసీ ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ తాళ్లపల్లి సోమయ్య, టీజేఏసీ నాయకులు ఆర్వి శ్రీనివాస్, కృష్ణ, నాగేందర్, వెంకటయ్య, శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.



## తార్నాక డివిజన్ లో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జెండాను ఎగురవేసిన టిఆర్ఎస్ నాయకులు ఆలకుంట హరి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 26...... 76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని తార్నాక డివిజన్లోని వివిధ ప్రాంతాల్లో జాతీయ జెండా ఆలకుంట హరి ఎగురవేశారు. అదేవిధంగా తార్నాక డివిజన్ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసినారు. గంగపుత్ర సంఘం నాయకులు సత్యనారాయణ,శంకర్ మనికేశ్వరి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నరేష్,అఖిలపక్ష నాయకులు వేముల గణేష్,ఆలగుంట కుమార్, వేముల శ్రీనివాస్,బొంత మైసయ్య,వరికుప్పల రవి, కొడదల, నరసింహ,మనికేశ్వరినగర్ ఆటో యూనియన్ నాయకులు ఆలకుంట వెంకటేష్,వేముల వెంకన్న, బోదాసు ఎల్లయ్య,వరికుప్పల వెంకటేష్, ఆలకుంట శ్రీనివాస్ అదే విదంగా తార్నాకలో శివ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణతంత్ర దినోత్సవ వేడుకలో ఆలకుంట హరి పాల్గొని జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు వారికి ఆలకుంట హరి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## మిర్యాలగూడ కోర్టు, పలు ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించిన అధికారులు

మిర్యాలగూడ జనవరి 26:- (వార్తమిర్రర్) : మిర్యాలగూడ డివిజన్ లో 76వ గణతంత్ర దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక కోర్టు సముదాయంలో ఐదో అదనపు జిల్లా జడ్జి జి. వేణు, పోలీసు సబ్ డివిజన్ లో డిఎస్పి రాజశేఖర్రాజు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎన్.హరిబాబు, మున్సిపాలిటీలో కమిషనర్ ఎండీ.యూసుఫ్, మండల పరిషత్ లో ఎంపిడిఓ శేషగిరిశర్మ, వ్యవసాయశాఖ డివిజన్ లో ఎడిఎ దేవ్ సింగ్, పశువైద్యశాలో అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ శంకర్ రావు, ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్. శ్రీనివాస్, వైద్యారోగ్య శాఖ డివిషన్లో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ గీతావని, ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టులో పిఓ రేఖల మమత, విద్యుత్ డివిషన్లో డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాస్ సుధీర్ కుమార్, ప్రభుత్వ కెఎన్ఎం డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ భీమార్జునరెడ్డి, బిఆర్ఎస్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి నల్లమోతు భాస్కర్ రావులు జాతీయ పతాకాలను ఎగురవేశారు. మిఠాయిలు పంపిణీ చేశారు.



## ప్రగతిలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

వార్త మిర్రర్ జగిత్యాల నియోజకవర్గం ప్రతినిధి జనవరి 26 : జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు దేశ నాయకుల వేషధారణలో ఆకట్టుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ జాతీయ పతాకావిష్కరణ చేశారు. విద్యార్థుల ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలాపనలు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ..ఈ వేడుకలు విద్యార్థుల్లో దేశభక్తి, సమాఖ్య స్ఫూర్తిని పెంపొందించడంలో సహాయపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రిటైర్డ్ ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుడు చిలివేరి ఆశన్న, కరస్పాండెంట్ బాలె జయశ్రీ శేఖర్, అకాడమీ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## జై శ్రీరామ తాపీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

దేవరకొండ జనవరి 26 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణంలో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పట్టణంలోని శ్రీరామ తాపీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనం తరం తాపీ కార్మికుల మేస్త్రీలు జాతీయ జెండాలతో దేవరకొండ పట్ట ణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మా ట్లాడుతూ భారత రాజ్యాంగ స్ఫూర్తితో అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ప్ర జాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని కోరుతూ కార్మి కులకు 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వారితోపాటు ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శి కోశాధికారి కార్యవర్గ సభ్యులు సీనియర్ మేస్త్రీలు తాపీ కార్మికులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్



మిర్యాలగూడ , జనవరి 26:-( వార్త మిర్రర్) 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆదివారం జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాల్గొని డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్ తో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం గణతంత్ర దేశంగా ఏర్పాటై నేటితో 76 సంవత్సరాలు పూర్తిచేసుకుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై 10 ఏళ్లు పూర్తవుతున్నా , రాష్ట్రం అప్పుల కుప్పగా మారిపోయి చిన్నా భిన్నం అయిపోయిందన్నారు. గత ఏడాది నుంచే రాష్ట్రంలో ప్రజా పాలన మొదలైందన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసిన 4 సంక్షేమం పథకాలను రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లాంటి పథకాలు అమలు చేస్తూ మరో సారి ప్రజా ప్రభుత్వమని రుజువు చేసిందన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా పలు చోట్ల వేడుకల్లో పాల్గొన్నారు.. కార్యక్రమంలో నాయకులు, అధికారులు, కార్యకర్తలు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



## విద్యార్థులకు బహుమతులు అందజేసినపూర్వ విద్యార్థులు

**::: సురపల్లి శ్రవణ్ కుమార్, అందోజు నిరంజన్ చారి**

సంస్థాన్ నారాయణపూర్ జనవరి 26 :( వార్త మిర్రర్) : గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని నారాయణపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాల, బాలుర పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మండల కేంద్రానికి చెందిన హిందుస్థాన్ యూత్ సభ్యులు సాఫ్ట్వేర్ ఇంజనీర్స్ సురపల్లి శ్రవణ్ కుమార్, అందోజు నిరంజన్ చారి బహుమతులకు స్పాన్సర్స్ గా నిలిచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము చదువుకున్న పాఠశాలలోనే విద్యార్థులకు బహుమతులు అందజేయడం గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హిందుస్థాన్ యూత్ సభ్యులు ఎస్ కె పాషా, ఉప్పల రవి కుమార్, బొడ్డుపల్లి రమేష్, ప్రధానోపాధ్యాయులు రమాదే, మాధవరెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# శాంతినగర్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు

సికింద్రాబాద్,వార్త మిర్రర్ జనవరి 26..... 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా శాంతినగర్ చౌరస్తాలో జెండా ఆవిష్కరణ చేశారు. సివిల్ సప్లై కన్వీనర్ బిజెపి మహంకాళీ జిల్లా తునుకోజు శ్రీనివాస్ చారీ సికింద్రాబాద్, తార్నాక డివిజన్ డివిజన్ అధ్యక్షుడు బండారి ఉపేందర్ యాదవ్, పోచయ్య యాదవ్, గణేష్ ముదిరాజ్, రాజు జైన్, బిక్షపతి యాదవ్, కృష్ణమూర్తి, జమ్మికుంట వేణు, నవీన్, సతీష్ రెడ్డి,కృష్ణ ముదిరాజ్, రాహుల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలు : మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి 26 : చౌటుప్పల పట్టణ కేంద్రంలోని పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ చేతుల మీదుగా జాతీయ పతాకాన్ని ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొనడం జరిగింది. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ ఆఫీసులలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.భారత రత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి సారధ్యంలో వ్రాయబడిన భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు జనవరి 26 సందర్భంగా మరోసారి అందరికి శుభాకాంక్షలు తెలిపారు.. వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గారు కౌన్సిలర్స్ ఎండీ బాబా షరీఫ్, కొరగొని లింగస్వామీ, బత్తుల రాజ్యలక్ష్మి, బండమీది మల్లేష్, అంతటి విజయలక్ష్మి బాలరాజు, పోలోజు వనజా అనిల్ కుమార్, ఆలె నాగరాజు, కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, కొయ్యడ సైదులు, దండ హిమబిందు అరుణ్ కుమార్, పోలోజు శ్రీదర్ బాబు, తాడూరి శిరిషా పరమేష్, సుల్తాన్ రాజు, సందగళ్ళ విజయ సతీష్, ఉబ్బు వరమ్మ వెంకటయ్య, గోపగొని లక్ష్మణ్ గౌడ్, కామిశెట్టి శైలజ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు..



## శ్రీ వీరబ్రహ్మేంద్ర కార్పెంటర్స్ ఆర్గనైజేషన్ సంఘ భవనంలో 76వ గణతంత్ర వేడుకలు

కోరుట్ల వార్త మిర్రర్ జనవరి 26 : కోరుట్ల పట్టణంలోని సాయిరంపుర కాలనీ లోని సంఘ భవనంలో 26/01/2025 రోజున 76 వ గణతంత్ర దినోత్సవాన్ని గణంగా నిర్వహించారు.. ఇట్టి కార్యక్రమం లో అద్యక్షులు విశ్వనాథుల శ్రీనివాస్ ఉపాధ్యక్షులు మద్దేనపల్లి భూమయ్య కార్యదర్శి వన తడుపుల రమణ కోశాధికారి ఎదులాపురం లక్ష్మినారాయణ సహాయ కార్యదర్శి సంకోజీ అశోక్ మరియు కార్యవర్గం సంఘ సభ్యులు పాల్గొన్నారు..



## మిర్యాలగూడ నియోజకవర్గంలో పలు చోట్ల నాలుగు నూతన సంక్షేమ పథకాలను ప్రారంభించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ ,జనవరి 26 :-( వార్త మిర్రర్): ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ నేతృత్వంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ 4పథకాలను మిర్యాలగూడ నియోజకవర్గం లోని ఆడవిదేవులపల్లి మండలం ముదిమాణిక్యం,దామరచర్ల మండలం రాజగట్టు గ్రామంలో, మిర్యాలగూడ మండలం రుద్రారం గ్రామం,వేములపల్లి మండలం అన్నపురెడ్డి గూడెం గ్రామాలలో సుమారు 3500 మంది లబ్ధి దారులకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల లబ్ధిదారులకు పత్రాలను అందజేసిన శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ,సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం రాజ్యాంగం అమలులోకి వచ్చిన గణతంత్ర దినోత్సవం సందర్భంగా డా,, బి ఆర్ అంబేద్కర్ గారి ఆశయాల్లో భాగంగా ప్రతీ ఒక్క బడుగు బలహీన వర్గాల, నిరుపేద కుటుంబాల అభ్యున్నతి కోసం ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసిన నాలుగు సంక్షేమం పథకాలను ప్రారంభించడం జరిగింది అని అన్నారు. ప్రజలు ఎవ్వరూ ఆందోళన చెదనవసరం లేదు... ఇది ప్రజా ప్రభుత్వం ప్రతిఒక్క నిరుపేద కుటుంబానికి అండగా ఉండి ఆదుకుంటుంది .... ఈ పథకాల అమలు నిరంతర ప్రక్రియ.. అర్హులు ఎవ్వరూ ఉన్నా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు..





## 76,వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ తోర్పునూరి రవి గౌడ్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 26 : చౌటుప్పల పట్టణ కేంద్రంలోని 13 వార్డులో అభ్యుదయ యూత్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా అభ్యుదయ యూత్ ప్రధాన కార్యదర్శి తోర్పునూరి రవి గౌడ్ చేతుల మీదగా జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది,చౌటుప్పల పట్టణ ప్రజలందరికీ 76,వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చెరుకు అశోక్, వర్గాల వెంకటేష్ కుమార్, తోర్పునూరి, మల్లేశం, చేవగోని వెంకటేశం,మార్గం నరసింహ, తోర్పునూరీ జంగయ్య, ఉప్మాగుల వెంక టేశం, శ్రీశైలం, కళ్లెం నాగరాజు, సంద గళ్ళ నాగరాజు సన్నటి చారి, తూర్పునూరు సాయి గణేష్, చైతన్య, యూత్ సభ్యులు పాల్గొన్నారు..



## వీరాంజనేయ భవన నిర్మాణ కార్మిక సంఘ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 26 : చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లక్కారం నందుగల వీరాంజనేయ భవనిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నూతన భవనాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు హాజరై ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇంటి నిర్మాణంలో భవన నిర్మాణ కార్మికుల పాత్ర గణనీయమైనదని కొనియాడారు. మున్సిపల్ చైర్మన్ వారి యొక్క సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, కొయ్యడ సైదులు, గౌరవ అధ్యక్షులు కానుగు బాలరాజు, గుండెబోయిన ఆంజనేయులు, బద్రి గాలయ్య, చుక్క యాదయ్య, ఎర్ర లింగస్వామి వీరాంజనేయ భవనిర్మాణ కార్మిక సంఘ లక్కారం అధ్యక్షులు లందగిరి వెంకటేశం, ప్రధాన కార్యదర్శి లందగిరి యాదయ్య, కోశాధికారి రేఖ మల్లయ్య, కడుపు ముత్తయ్య,కానుగు జంగయ్య, అంబటి రాములు, కడుపు లింగస్వామి,పెద్దిరెడ్డి వెంకటేశం,బద్రి మల్లయ్య, దేశెట్ల వెంకటేశం, గొడుగు లక్ష్మయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.



## ఓరుగంటి నరసింహ కు 76 వ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన-డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : విశ్రాంత ఉపాధ్యాయులు ఓరుగంటి నరసింహ 76 వ జన్మదినం సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా నాయకులు, సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, ఓరుగంటి నరసింహ నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి, శాలు వాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, శ్రీ యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దీవెనలు ఉండాలని ఆరోగ్యంగా ఉంటూ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరారు, ఈ పుట్టినరోజు కార్యక్రమంలో కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## జాతీయ జెండాను ఆవిష్కరించిన టిఆర్ఎస్ నేత జగదీష్ యాదవ్

ఎల్బీనగర్, 26 జనవరి : మనసురాబాద్ గ్రామంలోని కాముని కాంత అసోసియేషన్ బి ల్డింగ్ వద్ద జెండా జాతీయ ఆవిష్కరిస్తున్న పోచబోయిన జగదీష్ యాదవ్, పా తూరి లచ్చయ్య గౌడ్, చిన్న యాదవ్, శ్యామ్ రావు, గోపి నాయక్, కొండల్ రెడ్డి పాల్గొన్నారు.



## ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు

ఆమనగల్ ప్రతినిధి శివ వార్త మిర్రర్ : ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి ఈరోజు ఘనతంత్ర దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియ జేశా రు. తదుపరి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన పథకాలను కల్వకుర్తి మండలం రఘుపతిపేట ఆమనగల్ మండలం పోలెపల్లి గ్రామ పంచాయతీలో ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో వివిధమండలాల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఓయూ టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఓయూ విసి ప్రొఫెసర్ కుమార్ మొలగారం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 26... ఉస్మానియా యూనివర్సిటీ టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మొలగరం ఆవిష్కరించారు. అంతకుముందు నాన్ టీచింగ్ హోమ్ లో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమం సందర్భంగా మువ్వన్నెల జెండాను విసి ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఓయూ ఎన్జీవోస్ ఇంచార్జ్ అధ్యక్షుడు కె. భీమయ్య, జనరల్ సెక్రటరీ రవి, టెక్నికల్ అధ్యక్షుడు కె. ఎస్. నాగరాజరావు, జనరల్ సెక్రటరీ ఎస్. విజయ్ కుమార్, ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు టి. శివ శంకర్, జనరల్ సెక్రటరీ అక్బర్ బేగ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండి అబ్దుల్ జలీల్, సెక్రటరీ సి. కృష్ణయ్య, కార్యదర్శి సరోజ, కార్యదర్శి ఇక్బాల్ హుస్సేన్, కోశాధికారి బి. సాంబయ్య ప్రధాన కార్యదర్శి ఎస్.విజయ్ కుమార్ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## వనస్థలిపురంలో జాతీయ జెండాను ఎగరవేసిన కార్పొరేటర్ వెంకటేశ్వర్‌రెడ్డి

ఎల్బీనగర్, 26 జనవరి : 76వ గణతంత్ర భారతంలో వెళ్ళు విరుస్తుందని, మువ్వన్నెల జెండాకి సగర్వంగా సలాం చేస్తోంది అఖండ భరతజాతి అని వనస్థలిపురం డివిజన్ కార్పొ రేటర్ రావుల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా పలు కాలనీలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాగుల వెంకటేశ్వర్ రెడ్డి హాజరై వనస్థలిపురం జయశంకర్ పార్కు, వెంకటరమణ కాలనీ, గుంటి జంగయ్య నగర్ కాలనీ, ప్రశాంత్ నగర్ కాలనీ, ఎన్జీవోస్ కాలనీ, రైతు బజార్, క్రిస్టియన్ కాలనీల లో ఏర్పాటుచేసిన జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాగుల వెంకటేశ్వర్ రెడ్డి గణతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు కాలనీ వాసులకు తెలిపారు.



## దేవరకొండ కూరగాయల మార్కెట్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

దేవరకొండ జనవరి 26 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణంలోనీ స్థానిక కూరగాయల మార్కెట్ లో వెజిటేబుల్ మార్కెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పగిడి మర్రి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశస్వాతంత్రం కోసం పూజ్య మహాత్మ గాంధీ నేతఅత్వంలో అహింసా మార్గంలో పయనించి ఈ దేశానికి స్వాతంత్రం తీసుకొని రావడం జరిగిందని కొనియాడారు. ఈ స్వాతంత్రం ఉద్యమంలో మహనీయులతోపాటు అనేక లక్షల మంది ప్రజల త్యాగం ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు సెక్రటరీ చిలువేరు నాగరాజు వైస్ ప్రెసిడెంట్ పులిపాటి విజయకుమార్ వనం శ్రీనివాసులు ఎం చంద్రమౌళి పవిటిమర్రి శ్రీను పున్నరాజు ఆంజనేయులు పులిపాటి సన్నీ చిలువేరు సత్తయ్య దేవయ్య పున్న శ్రీనివాసులు పగిడిమర్రి కృష్ణయ్య పులిపాటి నరసింహా ఎర్వ కృష్ణయ్య చిట్టిపోలు శ్రీరాములు మాజీ వర్డ్ కౌన్సిలర్ ఉన్న శ్రీనివాస్ నేనావత్ పర్మ గుర్రం లక్ష్మమ్మ అంజమ్మ గౌరమ్మ రాములమ్మ ఎండి ఎజాస్ తదితరులు పాల్గొన్నారు.



## కీసరగుట్ట వాసవి సత్రంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

కీసర,వార్త మిర్రర్,జనవరి 26:గణతంత్ర దినోత్సవం సందర్భంగా శ్రీ వాసవి ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం కీసరగుట్ట వద్ద జాతీయ జెండావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు,శ్రీ వాసవి ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం అధ్యక్షులు బెలిదే రమేష్ గుప్తా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి బచ్చు నగేష్ కుమార్,అదనపు కోశాధికారి పసుపునురి కేదారేశ్వర గుప్తా, సభ్యత కమిటీ చైర్మన్ పెరుమాళ్ అనిల్ కుమార్ గుప్తా,శ్రీ వాసవి ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం కీసరగుట్ట ప్రధాన కార్యదర్శి చక్రపాణి గుప్తా,కీసర మాజీ ఉపసర్పంచ్ రాయిల శ్రవణ్ కుమార్ గుప్త,బెలిదే రాజు గుప్త,సాయినాథ్ గుప్త, కీస రగుట్ట రెసిడెన్షియల్ స్కూల్లో ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు,సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.



## వనస్థలిపురంలో జాతీయ జెండా ఎగరవేసిన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు

ఎల్బీనగర్ 26 జనవరి: 76వ గణతంత్ర వేడుకలు పురస్కరించుకొని వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ప్రాంతాలలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు హాజరై జాతీయ జెండా ఎగరవేశారు. బిజెపి సీనియర్ నాయకుడు చిన్న యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ బిజెపి అధ్యక్షుడు నూతి శ్రీనివాసరావు, రవిశంకర్, కాలనీ సంక్షేమ సంఘం నాయకులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.